ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జపాన్ నైపుణ్యం , పెట్టుబడులు.. భారత్ వేగం, సామర్ధ్యాలతో కలిసినప్పుడు మొత్తం ప్రపంచానికి ప్రయోజనం చేకూరుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

2. భారత్-జపాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు నడిపించడంలో పెట్టుబడులు అత్యంత కీలకమని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

3. దేశ వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా VB-G RAM G పథకాన్ని తీసుకువచ్చినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

4. ఐదేళ్ల నుండి 18 ఏళ్ల లోపు పిల్లలు సాధించిన అసాధారణ విజయాలను గుర్తించే 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ ' 2026 అవార్డుల కోసం కేంద్ర మహిళా , శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నామినేషన్లను ఆహ్వానించింది.

**PM - INDIA JAPAN ECONOMIC FORUM**

భారత్-జపాన్ సంబంధాలు ఎంతో ప్రత్యేకమైనవని.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలో ఈ సాయంత్రం జరిగిన భారత్-జపాన్ ఉమ్మడి ఆర్థిక ఫోరమ్ సమావేశంలో నరేంద్రమోదీ ప్రసంగించారు. జపాన్ దేశ నైపుణ్యం , పెట్టుబడులు.. భారతదేశ వేగం ,

సామర్థ్యాలతో కలిసినప్పుడు మొత్తం ప్రపంచానికి ప్రయోజనం చేకూరుతుందని నరేంద్రమోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ , జపాన్ ప్రధానమంత్రి సనాయే తకైచీ ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీలో వార్షిక శిఖరాగ్ర చర్చలు జరిపారు. ఇందులో భాగంగా ఆర్థిక, ఇంధన భద్రత , ఫార్మాస్యూటికల్స్, రక్షణ, కృత్రిమ మేధ సహా పలు రంగాలలో ఇరు దేశాలు ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. చర్చల అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ... భారత్-జపాన్ ద్వైపాక్షిక భాగస్వామ్యం పరస్పర నమ్మకంతో మరింత ముందుకు వెళ్తుందని అన్నారు.

**PM-MODI--INDO-JAPAN-RELATION**

భారత్, జపాన్ దేశాలు కృత్రిమమేధ రంగంలో ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయని , జపాన్ సాంకేతికత , భారతదేశ సాఫ్ట్‌వేర్ సామర్థ్యాల కలయిక ప్రపంచ AI అభివృద్ధికి కొత్త వేగాన్ని, బలాన్ని ఇస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. భారత్-జపాన్ బయో-గ్యాస్ ఇనిషియేటివ్ ద్వారా భారతదేశంలో వెయ్యి బయో-గ్యాస్ , సేంద్రీయ ఎరువుల ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు భారతీయ గ్రామాలలో స్థిరత్వం, శ్రేయస్సు, గ్రామీణ జీవనోపాధికి కొత్త బలాన్ని ఇస్తుందనీ తెలిపారు.

NSD

**GOYAL- INDO-JAPAN**

భారత్-జపాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు నడిపించడంలో పెట్టుబడులు అత్యంత కీలకమని, ఇవి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని కేంద్ర వాణిజ్య , పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఒక ప్రైవేట్ టెలివిజన్ ఛానల్ నిర్వహించిన 'ఇండో-జపాన్ స్ట్రాటజిక్ డైలాగ్ ఆన్ షేపింగ్ ది ఏషియన్ సెంచరీ ' సదస్సులో ఆయన ప్రసంగించారు. భారతదేశం లో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తికి అనేక కొత్త అవకాశాలు లభిస్తున్నాయని చెప్తూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అందరికీ సమానమైన అభివృద్ధిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.

బైట్ ... పీయూష్ గోయల్

NSD

**AP-VB-G RAM G**

దేశవ్యాప్తంగా ఉపాధిని పెంపొందించడం , గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేయడం , గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా 'వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) ' (VB-G RAM G) చట్టం, 2025 ను తీసుకువచ్చినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి కేంద్ర మంత్రి ఈరోజు తిరుపతి జిల్లా ముక్కవారిపల్లె గ్రామంలో ఈ నూతన చట్టాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. పేదవారందరికీ ఉపాధి లభించాలనేదే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమం కింద పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచినట్లు వెల్లడించారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బైట్ ... శివరాజ్ సింగ్

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , కేంద్ర సహాయ మంత్రులు డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, కమలేష్ పాశ్వాన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

NSD

**REV.-BHUPENDER-CONFERENCE**

దేశం ఎలక్ట్రిక్ వాహనాల రంగంలోకి మారడం అనేది కేవలం ఒక సాంకేతికత స్థానంలో మరొకదాన్ని తీసుకురావడం మాత్రమే కాదని.. ఇది పర్యావరణ హితమైన పారిశ్రామిక వ్యవస్థను నిర్మించడమేనని కేంద్ర పర్యావరణ , అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 'ఎలక్ట్రిక్ మొబిలిటీ: బిల్డింగ్ ఇండియా యాన్ ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్ ఫర్ వి కసిత్ భారత్' జాతీయ సదస్సు ప్రారంభ సమావేశంలో

ఆయన ప్రసంగించారు. అభివృద్ధి , పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సమతుల్యం చేస్తూ ప్రభుత్వం విధానాలను రూపొందిస్తోందని చెప్పారు. పర్యావరణ అనుమతులను సరళీకృతం చేయడానికి, 'పరివేష్' పోర్టల్ ద్వారా ఆమోద ప్రక్రియలను డిజిటలైజ్ చేయడానికి ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని మంత్రి వివరించారు.

NSD

**COAL MINISTRY REFORM**

బొగ్గు గనుల కేటాయింపుదారుల కు మరింత ఆర్థిక వెసులుబాటు కలిగేలా, బొగ్గు రంగంలో వ్యాపార ప్రక్రియలను మరింత సులభతరం చేసేలా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఒక కీలక సంస్కరణను ప్రవేశపెట్టింది. 'కోల్ బ్లాక్స్ అలోకేషన్ (అమెండ్‌మెంట్) రూల్స్ , 2026' ద్వారా మంత్రిత్వ శాఖ ఈ మార్పులను తీసుకువచ్చింది. గనులు , ఖనిజాల (అభివృద్ధి-నియంత్రణ) చట్టం 1957 కింద కేటాయించిన బొగ్గు గనులకు సంబంధించి.. 'పర్‌ఫార్మెన్స్ బ్యాంక్ గ్యారంటీల' స్థానంలో 'ఇన్సూరెన్స్ ష్యూరిటీ బాండ్లను ' ఉపయోగించడానికి అనుమతించింది. సవరించిన ఈ నూతన నిబంధనల ప్రకారం.. బొగ్గు గనుల కేటాయింపుదారులు తమ సెక్యూరిటీ బాధ్యతల కోసం పర్‌ఫార్మెన్స్ బ్యాంక్ గ్యారంటీ లేదా ఇన్సూరెన్స్ ష్యూరిటీ బాండ్లలో దేనినైనా ఎంచుకునే అవకాశం లభిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**BAL PURASKAR**

ఐదేళ్ల నుండి 18 ఏళ్ల లోపు పిల్లలు సాధించిన అసాధారణ విజయాలను గుర్తించే 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' 2026 అవార్డుల కోసం కేంద్ర మహిళా , శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నామినేషన్లను ఆహ్వానించింది. ఈ అవార్డులకు దరఖాస్తులు సమర్పించడానికి ఈ నెల 31వ తేదీని ఆఖరి తేదీగా నిర్ణయించారు. ఆసక్తి గలవారు 'awards.gov.in' అనే ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చని మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలోని ఏ పౌరుడైనా, పాఠశాల, సంస్థ లేదా అసోసియేషన్ అయినా అర్హులైన పిల్లలను ఈ

పురస్కారానికి నామినేట్ చేయవచ్చు. పిల్లలు తమకు తాముగా స్వయంగా కూడా నామినేషన్ దరఖాస్తులను సమర్పించుకునే వెసులుబాటు ఉంది.

NSD

**INDIA UN CONVENTION**

అంతర్జాతీయ ఉగ్రవాదంపై సమగ్ర సదస్సు ( CCIT) ఏర్పాటు చేయాలంటూ భారతదేశం దీర్ఘకాలంగా ప్రతిపాదిస్తున్న అంశానికి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో మరోసారి మద్దతు లభించింది. ఐక్యరాజ్యసమితి గ్లోబల్ కౌంటర్-టెర్రరిజం వ్యూహం తొమ్మిదవ సమీక్షకు 140 ఓట్లతో ఆమోదం లభించింది. దాదాపు మూడు దశాబ్దాల క్రితం భారతదేశం ప్రతిపాదించిన ఈ సదస్సును ఖరారు చేయడానికి అన్ని విధాలా కృషి చేయాలని ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలను ఈ సమీక్ష కోరింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పి. హరీష్ మాట్లాడుతూ... ఉగ్రవాదంపై అంతర్జాతీయంగా అంగీకరించిన చట్టపరమైన వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రపంచ ఉగ్రవాద నిరోధక ప్రయత్నాలు బలహీనపడుతున్నాయని అన్నారు.

NSD

**PR MINISTER WORKSHOP**

పదహారవ ఆర్థిక సంఘం సిఫార్సులపై చర్చించడానికి కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ రేపు న్యూఢిల్లీలో రాష్ట్రాల పంచాయతీ రాజ్ మంత్రుల జాతీయ సదస్సును నిర్వహించనుంది. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సులో కేంద్ర సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్. పి. సింగ్ బఘేల్ కూడా పాల్గొంటారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని వ్యయ విభాగం విడుదల చేసిన 'పదహారవ ఆర్థిక సంఘం గ్రామీణ స్థానిక సంస్థల గ్రాంట్ల ' అమలుకు సంబంధించిన కార్యాచరణ మార్గదర్శకాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు.

NSD

**TRIPURA - DRI- COUGH SYRUP**

త్రిపుర రాజధాని అగర్తలాలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు భారీగా నిషేధిత దగ్గు మందు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఒక గూడ్స్ రైలులో తరలిస్తున్న ఈ

మందులను అధికారులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న దగ్గు మందు మార్కెట్ విలువ సుమారు 6 కోట్ల 54 లక్షల రూపాయలు ఉండవచ్చని డీఆర్ఐ అధికారులు తెలిపారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ , అస్సాం రైఫిల్స్ , రైల్వే భద్రతా దళాలు ( RPF) సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో.. మొత్తం 55 వేల 626 'ఎస్కఫ్', 'ఫెయిర్‌డీల్' బ్రాండ్ల దగ్గు మందు సీసాలను జప్తు చేశారు.

NSD

**BYE POLL ELECTIONS**

బిహార్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోని మూడు శాసనసభ నియోజకవర్గాల ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ఈరోజు విడుదల చేసింది. బిహార్‌లోని బాంకీపూర్ , మధ్యప్రదేశ్‌లోని దతియా , గుజరాత్‌లోని మంజల్‌పూర్ నియోజకవర్గాలకు ఈ నెల 30వ తేదీన పోలింగ్ జరగనుంది. వచ్చే నెల 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు.

NSD

**SHAILESH : SAPNA DP I 02.07.2026**

**NEW DAY JAPAN PM VISIT**

India and Japan today exchanged **several** agreements in different fields including economic and energy security, pharmaceuticals, **defence** and AI. Prime Minister Narendra Modi held Annual Summit level Talks with his Japanese counterpart Sanae Takaichi in New Delhi this afternoon. The Summit provided an opportunity for both sides to review and strengthen the full spectrum of bilateral cooperation as well as exchange views on regional and global issues of mutual interest.

Addressing the Joint Press Meet following the talks, Prime Minister Modi said **mutual trust** is the biggest asset in today's time and the India and Japan bilateral partnership has stood the test of time. He highlighted that India and Japan are among the world's biggest economies today and a free and open Indo Pacific is a shared priority for both countries. He stressed that both nations understand the importance of economic security and energy security. He added that technology

partnership will be the most important pillar of India-Japan cooperation. Mr Modi said that to realize this vision, India and Japan have issued a Joint Statement in the field of AI. Prime Minister stated that the convergence of Japan's precision technology and India's software capabilities will give a new momentum and strength to global AI development. He informed that in the field of Defence today, both nations have signed an agreement on the first co-development project between India and Japan.

**(S/B PM MODI)**

Prime Minister also said that several important decisions have been taken in the field of energy security. He said that through the India-Japan Bio-gas Initiative, one thousand bio-gas and organic fertilizer plants will be set up in India. He said this will give new strength to sustainability, prosperity, and rural livelihoods in India's villages.

**(S/B PM MODI)**

Prime Minister said that the economies of India and Japan are complementary. He said that there is similarity in thinking and approach of both nations, from cultural values to modern technology.

Earlier today, Prime Minister Takaichi was accorded a ceremonial welcome at the forecourt of Rashtrapati Bhavan. Prime Minister Narendra Modi was also present on the occasion.

The Japanese Prime Minister arrived in New Delhi last evening on a three day visit to India. This is the first official visit of Prime Minister Takaichi to India. External Affairs Ministry said, the visit marks an important step in taking forward the Special Strategic and Global Partnership between India and Japan. Our Correspondent reports that the India-Japan relationship is marked by frequent high-level political engagement. Most recently, Prime Minister Narendra Modi interacted with the Japanese Prime Minister during the G7 Summit in France. The two leaders had earlier met on the sidelines of the G20 Summit in Johannesburg in November last year. The Annual Summit remains the flagship platform driving the strategic agenda of the partnership.

Economic Security has emerged as a key pillar of the relationship. During the 1st Economic Security Dialogue held in Tokyo in November 2024, the two sides identified five sectors as priority sectors for strategic collaboration. These are semiconductors, critical minerals, pharmaceuticals, clean energy and information and communication technology.

**<><>Suparna/Pallavi/1350 HRS hrs**

**SANJIO EP-I 02-07-2026**
**GOYAL - INDO - JAPAN**

Union Minister for Commerce and Industry Piyush Goyal today said that investments have emerged as a key driver of India's strategic partnership with Japan and are expected to further strengthen bilateral ties. Addressing the Indo-Japan Strategic Dialogue on Shaping the Asian Century organised by a private Television channel, Mr. Goyal said opportunities are opening up for India's skilled workforce, while the government's focus remains on ensuring equitable development for all under the leadership of Prime Minister Narendra Modi. During the interaction, the Minister answered questions on India's deepening engagement with Japan, the country's diverse Free Trade Agreements, and the government's management of the impact of the West Asia crisis, among other issues.

**BYTE - PIYUSH GOYAL**

**https://x.com/PiyushGoyal/status/2072585436338569442?s=20**

**<><>ANUPAM/NITIKA/1632**

**SHAILESH DP-I 02.07.2026**
**REV. BHUPENDER CONFERENCE**

Union Environment, Forest and Climate Change Minister Bhupender Yadav today underlined that India’s transition to electric mobility is not merely about replacing one technology with another, it is about building a sustainable industrial ecosystem. He said this while addressing the Inaugural Session of National Conference on ‘Electric Mobility: Building India an Electric Mobility Hub for Viksit Bharat.’ He noted that the government is promoting ease of living while ensuring environmental protection through policies that balance development with sustainability.

**(S/B: BHUPENDER YADAV)**

Mr Yadav further informed that the Government has undertaken a series of reforms to simplify environmental clearances, digitise approval systems through PARIVESH portal, rationalise compliance requirements and promote ease of doing business without compromising environmental safeguards. These reforms are enabling faster investments while ensuring responsible development. Mr Yadav said the government's approach

reflects Prime Minister Narendra Modi's vision of ensuring that ecology and economy grow together. He highlighted that despite rapid industrial development, the country's forest cover has increased from seven lakh one thousand 673 square kilometres in 2014 to seven lakh 15 thousand square kilometres.

The Minister said the government is advancing Extended Producer Responsibility (EPR) to encourage industries to take responsibility for waste management, including construction debris and e-waste, with the aim of promoting a circular economy based on the principles of reuse, recycle and reduce. He added that the government's industrial policies focus on green employment, longer life spans, better infrastructure and transparency.

The Conference is bringing together senior policymakers, industry leaders, automotive manufacturers, technology providers and other stakeholders to deliberate on the roadmap for accelerating India's electric mobility transition and strengthening the country's position as a global EV manufacturing hub.

**<><>ANKIT/1353**

**SHAILESH: SAPNA DP-I 02.07.2026**
**AP-VB-G RAM G**

The Viksit Bharat - Guarantee for Rozgar and Aajeevika Mission (Gramin) [VB-G RAM G] Act, 2025 marks a major step towards ensuring employment, strengthening rural livelihoods and accelerating the development of villages across the country, Union Minister for Rural Development and Agriculture & Farmers' Welfare Shivraj Singh Chouhan has said.

Union Minister Shri Shivraj Singh Chouhan, along with Andhra Pradesh Chief Minister Shri N. Chandrababu Naidu, today launched the VB-G RAM G Act, 2025 at Mukkavaripalle village in Tirupati district of Andhra Pradesh.

Addressing the gathering, Mr. Chouhan said the scheme aims to ensure that no poor labourer remains without work and that every hand gets employment. He thanked Prime Minister Shri Narendra Modi for introducing the scheme and said employment under the programme has been enhanced from 100 days to 125 days.

**// Sound Byte 1 - Union Minister Shivraj Singh Chouhan //**

The Union Minister said the Central Government has allocated 95

thousand 600 crore rupees for the scheme this year, while the States will contribute their share, taking the total outlay to 1,51,282 crore rupees. He said the funds will generate employment for rural labourers, promote village development and contribute to the vision of a developed India.

**// Sound Byte 2 - Union Minister Shivraj Singh Chouhan //**

Highlighting the government's commitment to rural welfare, Mr. Chouhan said the NDA Government has substantially increased investment in rural employment over the past decade. He added that under the new scheme, no worker anywhere in the country will receive less than 300 rupees per day, with the wage currently fixed at 312 rupees per day.

The Union Minister said an expenditure of 7 lakh 50 thousand crore rupees will be made under the scheme over the next five years, enabling every Gram Panchayat to receive, on an average, more than 2 crore rupees every year. He said employment must be provided within 15 days of demand, failing which unemployment allowance will be paid. He added that delayed payment of wages will also attract compensation to ensure labourers receive the full value of their hard work. He further said administrative expenditure has been increased from 6 per cent to 9 per cent to ensure timely payment of salaries to Gram Rozgar Sahayaks and other field-level staff.

Mr. Chouhan said development works under the scheme will be decided through Gram Sabhas, while States will have the flexibility to provide additional support to backward Panchayats. He also announced that Andhra Pradesh will receive 7,707 crore rupees from the Centre over the next nine months under the scheme. With the State Government's contribution, the total expenditure is expected to exceed 10 thousand crore rupees.

The Union Minister also announced a series of development initiatives for Andhra Pradesh. He said a team of scientists from the Indian Council of Agricultural Research (ICAR) will work with the State Government to promote grafting technology and improve mango varieties. To support Totapuri mango farmers, he announced the procurement of 2,16,250 metric tonnes of Totapuri mangoes under the Market Intervention Scheme to ensure remunerative prices for farmers.

Mr. Chouhan further announced the sanction of more than 70 thousand houses for Andhra Pradesh under the Pradhan Mantri Awas Yojana. He also handed over approval letters for the construction of 146 rural roads and 19 bridges, with a sanctioned amount of 422 crore rupees,

aimed at strengthening rural connectivity and infrastructure. Reaffirming the Centre's commitment to the State's development, he said no effort would be spared to ensure the overall development of Andhra Pradesh.

Andhra Pradesh Deputy Chief Minister Konidela Pawan Kalyan, Union Ministers of State Dr. Chandra Sekhar Pemmasani, Kamlesh Paswan and other dignitaries were present.

**<><>ALLU MURALI/VIJAYWADA/MAIL/1339 HRS**

**SHAILESH : SAPNA DP-I 02.07.2026**

**TRIPURA-DRI-COUGH SYRUP**

The Directorate of Revenue Intelligence (DRI) today seized a huge consignment of banned cough syrup from a goods train in Agartala, Tripura. A DRI official said the estimated market value of the seized cough syrup is around ₹6.54 crore. During the joint operation carried out by the DRI, Assam Rifles and the Railway Protection Force (RPF), a total of 55,626 bottles of Eskuf and Fairdeal cough syrup were confiscated. In connection with the case, Subrata Deb, manager of a private firm based in Khowai district, has been arrested. Further investigation is underway.

**<><><>NAYAN KUMAR/AGARTALA/MAIL/1352 HRS**

**SHAILESH DP-I 02.07.2026**

**BYE POLL ELECTIONS**

The Election Commission today announced the schedule for bye-elections to three Legislative Assembly constituencies across Bankipur in Bihar, Datia in Madhya Pradesh, and Manjalpur in Gujarat. The polling will take place on 30th of this month, and the counting of votes will be conducted on 3rd of next month. The Bankipur constituency became vacant due to the resignation of BJP President Nitin Nabin, while Datia was rendered vacant as a result of the disqualification of Congress MLA Rajendra Bharti. Additionally, the Manjalpur constituency became vacant following the demise of BJP MLA Yogeshbhai Narandas Patel.

**<><>AMAN/1354 HRS**